
# ఈ ప్రశ్నకు బదులేది?



పోరంకి హేమప్రభాకర్

అరగంటపైనే టైముంది సూర్యాస్తమయానికి...ఎంత చిత్రం... నీలి నీలి మేఘాలు దాటి... పసుపు లోంచి అరుణ వర్ణం దాల్చి... సంధ్యలో అందాలకి భాష్యం చెప్పగల కవి ఒక్కడే అతను. మనసు... ఆ క్షణం కోసం తహతహ చెందే అతని హృదయం... కెరటాల తీరాన... ఏదో ఒంటరితనం ... కెరటాల ఘోష...

"అమ్మా... ఈ అయిస్ క్రీమ్ ఎంత బావుందో..." అతను తలతిప్పి చూశాడు... బాబు ... దబ్బ పండులా... షూస్ వేసుకుని షర్ట్ హేండ్స్ పైకి ఫోల్డ్ చేసి ... అలాంటి బాబు తనకీ వుండీ వుంటే ఎంత బావుండేదో... ఏం లాభం... దేనికయినా యోగం వుండాలి.... తనకా అదృష్టం లేదు...

"అమ్మా నాకా బొమ్మ కావాలి..." అతని దగ్గరున్న బొమ్మవైపు చూపిస్తూ అడిగాడు బాబు...

"తీసుకోబాబు..." అంటూ అతను బొమ్మ అందివ్వబోయేసరికి ఆమె వద్దని మెత్తగా వారించింది...

ఇంట్లో ఎన్నెన్నో బొమ్మలు... బీరువా నిండా... బొమ్మలు... కీయిస్తే చాలు... తప్పట్లు కొడతాయి... నడుస్తాయి... కానీ ఏ ఒక్క బొమ్మకీ ప్రాణం వచ్చి 'నాన్నా' అని పిలవదు... ఎంతైనా అవి బొమ్మలు... ఏదైనా కాంపుకి వెళ్ళినా వెంట బొమ్మలు తెచ్చుకోవడం అతని హాబిట్...

ఎన్.ఎస్.ఎస్. ఆర్గనైజర్‌గా వైజాగ్‌లో జరుగుతున్న కాన్ఫరెన్స్‌కి తను పని చేస్తున్న కాలేజీ తరఫున వచ్చాడు అతను... ఇప్పటికి నాలుగో రోజు... రేపు ఉదయం తన తిరుగు ప్రయాణం.

"హల్లో శ్యామ్‌గారూ..." ఎవరూ అని తలెత్తి చూశాడు అతను...

"హల్లో..." అంటూ విష్ చేశాడు విమల కుమారి గారికి. ఆమె తనతో పాటు కాన్ఫరెన్స్‌కి వచ్చింది. బాగా జోవియల్‌గా మాట్లాడుతుంది.

"ఏమిటండీ విశేషాలు..." అంది ఆమె ఇసుకలో

పలకరింపబడుతూ...

"మీరే చెప్పాలి..."

"రాత్రి ఒకటే దోమలు నిద్ర పట్టలేదంటే నమ్మండి..."

"నిజమేనండీ... మీరు ఫాకల్టీ క్లబ్ అప్‌స్టెయిర్స్‌లో వున్నారు కదూ"

"అవునండీ... మీరు..."

"నేను... అసెంబ్లీ హాల్ ఇచ్చారు కదండీ... అందులో వున్నాం..."

"ఊ... జగదాంబాలో ఐవిట్‌నెస్ మూవీ చూశా మండీ...

రియల్లీ ఫెంటాస్టిక్..."

"అంత బావుందంటారా..." నిట్టూర్చాడు నెమ్మదిగా!

"వండర్‌ఫుల్... అందులో పదేళ్ళ కుర్రాడు అద్భుతంగా చేశాడు యాక్షన్. మన తెలుగు హీరోలు అతన్ని చూసి నేర్చుకోవాల్సింది ఎంతైనా వుంది" అంది విమల కుమారి.

"వీలైతే నేనూ చూస్తానండీ రాత్రికి..."

"ఏమిటండీ మీరు మరీ డల్‌గా వున్నారు" అంది మేడమ్ నెమ్మదిగా.

"అబ్బే... ఏం లేదు..." తడబడుతూ సమాధానం చెప్పాడు.

"మీరేదో దాస్తున్నారు... మరీ పర్సనల్ అయితే వద్దులెండి..."

"అది కాదండీ... ఒక్కోసారి దేవుడున్నాడా అని అనిపిస్తుంటుంది..."

"గొప్ప సందేహమే... నే చెప్పనా సమాధానం..." అంది ఉత్సాహంగా.

"ఊ... చెప్పండి"

"దేవుడున్నా, లేకపోయినా దేవత మాత్రం వుంది!"

"ఎవరండీ..."

## విజయవాడలో హంగేరియన్ చలనచిత్రోత్సవం

విజయవాడ ఫిలిం సొసైటీ ఆధ్వర్యాన 1988 జనవరి 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు వారం రోజులపాటు ప్రపంచ ప్రఖ్యాత దర్శకుడు మికొలాస్ జాన్ స్కో (హంగరీ) దర్శకత్వం వహించిన అరుదైన చిత్రాలను ఎన్నిక చేసి నూతన సంవత్సర కానుకగా ప్రతి రోజూ ఉదయం 7-30 గంటలకు ప్రదర్శిస్తున్నారు. జనవరి 1 నుండి 4 వరకు శ్రీ దుర్గా కళామందిరంలో వరుసగా 1. హోప్‌లెస్ ఒన్స్ **(Hopless ones)** 2. రెడ్ సామ్ **(Red pslam)** 3. హంగేరియన్ రాప్సొడి **(Hungarian rahpsody)** 4. టైరాన్ట్స్ హార్ట్ **(Tyrants heart)** అనునవి. మిగిలిన మూడు చిత్రాలను స్థానిక అలంకార్ (ఎ.సి.) థియేటర్లో వరుసగా 5. ఆగ్నస్ డై **(Agnus die)** 6. కాన్‌ఫ్రంటేషన్ **(Confrontation)** 7. సైలెంట్ అండ్ క్రై **(Silent and cry)** అనే ఈ చిత్రాలన్నీ కలరులోను, సబ్ టైటిల్స్‌తో వున్నాయి.

"మీ దృష్టిలో మీ శ్రీమతి దేవత అవునా కాదా..." చిరునవ్వు నవ్వుతూ అంది. అతను హాయిగానవ్వాడు... నిజమే... తను తన భార్యని దేవతకన్నా ఎక్కువగా ప్రేమించాడు. అనురాగాన్ని పంచుకున్నాడు. ఆనందాల అంచుల తేలియాడి... ఓహ్...

"యు ఆర్ ఆబ్సొల్యూట్‌లీ కరెక్ట్. నేను నా భార్యని ప్రేమించినంతగా ఇంకెవర్నీ ప్రేమించ లేదు... కానీ..." ఆగాడు శ్యామ్.

"మీ మారీడ్ లైఫ్ అంత హాపీగా లేదా..."

"నో... షీ ఈజ్ ఎ పర్‌ఫెక్ట్ లేడీ..."

"మీతో కో-ఆపరేటివ్‌గా వుండదా లేక మీ హాబిట్స్‌ని, ఇష్టాల్ని గౌరవించదా..."

"నాకేం కావాలన్నా వాటిని ఎరేంజ్ చేస్తుంది... ప్రత్యేకించి ఆమె మొహంలో ఇప్పటి వరకు ఏనాడూ కోపం అనేది చూసి ఎరగను..." కాంప్లిమెంటింగా చెప్పాడు.

"యు ఆర్ సో లక్కీ... మరి ఇంక ప్రోబ్లమ్స్ ఏమిటి?" అంది ఆమె కూల్‌గా.

"మాకు పిల్లలు లేరు..." ఈ మాటలు అంటున్నప్పుడు అతని పెదవులు వణికాయి... అతను ముఖం దించుకున్నాడు.

అతని బాధ ఆమెకు అర్థం అయింది. ఒక్క క్షణం ఆలోచించి... చిరునవ్వుతో "పోనీ... డి అండ్ సి ఆపరేషన్ చేయించుకోపోయారా..." అంది.

"చేయించాను... ఫలితం శూన్యం..." నిరాశగా అన్నాడు శ్యామ్.

"బ్లడ్ టెస్ట్ చేయించారా..."

అతను చెప్పాలా, వద్దా అని రెండు క్షణాలు ఆలోచించాడు...

ప్రోబబిలిటీ ఆఫ్ ఫెర్టిలిటీ గురించి ఎలా చెప్పాలా అని...

"నాకు సంబంధించినంత వరకు నాకు ఎలాంటి లోపం లేదు... కాని నా శ్రీమతి మాత్రం..."

పూర్తిగా చెప్పలేకపోయాడు శ్యామ్.


ఆమెకు కథ పూర్తిగా అర్థం అవడానికి ఒక క్షణం పట్టింది...

"సో వాట్ యుడూ నెక్స్ట్..." అందామె. మళ్ళీ స్వగతంలో పడ్డాడు అతను.

"పోనీ ఒక పని చేయండి... మీకు పిల్లలు కావాలని అనుకుంటే ఎవరినైనా తెచ్చుకొని పెంచుకోండి... ఓ అనాథకు దారి చూపించినవారు అవుతారు..."

"సారీ మేడమ్... ఆ పని చేయాలనుకుంటే ఏనాడో చేసి వుండేవాణ్ని... కాని..."



"ఆపేశారేం... మీ అభిప్రాయం చెప్పండి..."

"నా రక్తం పంచుకుపుట్టినవాడు నావంశోద్ధారకుడు కావాలి..."

"అది అసాధ్యమని మీరే చెప్పారు కదండి... మీ మిసెస్‌కి పిల్లలు పుట్టే అవకాశం లేదని..."

"అందుకే మళ్ళీ పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను..."

ఒక్క క్షణం నెత్తిమీద పిడుగులు పడ్డట్టు... పక్కనే బాంబులు పేలిన శబ్దం... ఆమె అతని మాటలకు స్టన్నయింది... మరుక్షణం ఆ షాక్ నుంచి తేరుకుని–

"మొదటి భార్య వుండగా రెండో పెళ్ళి చట్టరీత్యా నేరమని మీకు తెలుసు అనుకుంటాను..."

"తెలుసు..."

"మీరు మీ మిసెస్‌కి ఎంత ద్రోహం చేస్తున్నారో తెలుసా..."

"ఆమె ఇష్టంతోనే ఈ పెళ్ళి జరుగుతుంది..."

అతనెంత కన్సర్వేటివ్‌గా ఆలోచిస్తున్నాడో ఆమెకు అర్థం అవుతోంది...

"దీన్నిబట్టి అయినా మీకు అర్థం కావడంలేదూ.. మీ మిసెస్‌కి మీ మీద ఎంత ప్రేముందో ... ఎంతైనా హైందవ స్త్రీకదా..."

"మీరన్నది నిజం మేడమ్‌గారూ... ఆమెకి అన్యాయం చేస్తున్నానేమో అనిపిస్తోంది... కాని ఇది తప్పనిసరి..."

"నాకో చిన్న అనుమానం - మీ రెండో భార్యకైనా పిల్లలు పుడతారన్న గ్యారంటీ ఏమైనా వుందా" అడిగింది ఆమె.

"అందుకే పెళ్లికి ముందే డాక్టర్ చేత టెస్ట్ చేయించి ఆ తర్వాత మ్యారేజ్ చేసుకుందామని" మనసులో మాట బయటపెట్టాడు.

"అంటే మీ రెండో భార్య మీద మీకు ప్రేమ, అభిమానం, అనురాగం వుంటాయని అనుకోవడంతెలివి, తక్కువతనం... అయినా మీరు చెప్పింది ఈ భారత దేశంలో సాధ్యమా?"

"ప్రయత్నిద్దామని" అన్నాడు కాన్ఫిడెంట్‌గా.

"ట్రై యువర్ లక్... అయితే మీరు క్షమిస్తానంటే నాదో చిన్న ప్రశ్న..."


"ఎంత మాటండీ... అడగండి..."

"మీ ఆవిడ బాగా ఎడ్యుకేటెడ్‌అయ్యుంటే..."

"ఊ..."

"మీ మిసెస్‌లో ఏ లోపమూ లేక, మీలో మాత్రమే లోపం వుండి వుంటే...మీలాగేతనుకూడా తన రక్తం పంచుకుపుట్టిన బిడ్డ కావాలని అనుకుని వుంటే... తనకు నచ్చిన మరొక అతనిని రెండో భర్తగా చేసుకుని వుంటే..."

మెదడు స్తంభించిపోయినట్టు... కొరడాతో చెళ్ళున మనసు మీద దెబ్బతీసినట్టు... గుండెని పిండినట్టు... అది అతను ఊహించని ప్రశ్న... ఆమె చెప్పేదేమిటో అర్థం అయింది అతనికి!






## మేలుకో కృష్ణా నిదుర..

కాలం వెనక్కి వెనక్కి వెళ్ళి వెదుకుతుంటే ఎన్నో అందాలు కనిపిస్తాయి. దక్షిణాది సంస్కృతికి చిహ్నంగా వీణని మనవారెప్పుడూ ఆరాధిస్తూనే వున్నారు. తెలుగు సినిమా తొలి వెలుగు కిరణాలు వెదజల్లే రోజుల్లో ఆంధ్రుల అభిమానం మారగొన్న "స్వర్గసీమ" సినిమాలో ఒక వీణ పాట వుంది. అయితే ఈ పాట వుంది అనుకోవడమే గానీ, ఇప్పటికీ అది అందరూ వినేందుకు అందుబాటులో వుందో, లేదో చెప్పలేము. ఈ పాటను ఆనాటి మేటి నటి-గాయని శ్రీమతి. జయమ్మగానం చేశారు. దీనికి సంగీతం శ్రీ చిత్తూరు వి. నాగయ్య,శ్రీఓగిరాల రామచంద్రరావు సంయుక్తంగా సమకూర్చారు.

కృష్ణుని మేలుకొలుపటమనే ఈ పాట భావంలో అన్యాపదేశంగా భర్తని మేలుకొలపటంగా వుంటుంది.

ఈ పాటను రచించిన కవి శ్రీ ఎస్.వి. రాఘవాచార్య.

మేలుకో కృష్ణా, నిదుర మేలుకో స్వామీ
పాలు మాలికలు చాలునురా కృష్ణా
గలగల చిరు గంటలతో
ఝళం ఝళం ఝళం
మువ్వల రవళితొ
ఆలమందతో గోపాలకులు
బృందావనికి వెడలినారురా

మేను మరచి నిదురించేవారిని
మేలుకొలప గల రెవ్వరైనా
కనులు మూసుకొని నిదుర నటించే
ఘనుల లేపగా నా తరమా!

నా తరమా నిదుర నాపగా నా తరమా
మధుర వింపచీరవ మేళముతో
మధుర మధుర గళ మాధుర్యముతో
మధుర మూర్తి ప్రియభామిని
మధువు లూరగా ఆలపించగా-
మది కదిలించే ఆ గానము విని
నిదుర నాపగా నా తరమా-

—ఇంద్రగంటి జానకీబాల

"ఐ యామ్ వెరీ సారీ... క్షమించండి... మిమ్మల్ని బాధ పెట్టినట్టున్నాను. మీ మిసెస్ అలా అంటుందని కాదు... కాకపోతే మీరు కేవలం బాబుకోసం మరో పెళ్ళి చేసుకోవడం ఆమెకు తీరని అన్యాయం జరుగుతుందేమోననే భయంతో ఆ మాట అన్నాను..." నొచ్చుకుంటున్నట్టుగా అంది విమల.

దాదాపు పది నిమిషాలు పట్టింది అతను మామూలు మనిషి కావడానికి... మంచు తెరలు క్రమంగా కరిగి పోయినట్టు, అలముకున్న చీకటిలోంచి వెలుగు రేఖలా ఆమె మాటలు...

"థాంక్స్... థాంక్యూ వెరీమచ్ మేడమ్... నేను మిమ్మల్ని సలహా అడగకపోయినా... నిరంతరం ఆత్మన్యూనతతో బాధపడే నాకు కొత్త వెలుగును ప్రసాదించారు. సరికొత్త దారి చూపించారు... వన్స్ ఎగైన్ అయామ్ వెరీమచ్ థాంక్‌ఫుల్ టుయూ..." అంటూ ఆమెకి నమస్కరించాడు చేతులు జోడిస్తూ...

** ** ** **

శ్యామ్ కాంప్ నుంచి ఇంటికి వెళ్లిన రాత్రే తన

అర్ధాంగి వేణితో ఇలా అన్నాడు:

"వేణీ! ఇప్పుడు నాకు హాయిగా వుంది."

"ఏమిటండీ విషయం" అంది పక్కనే కూర్చుంటూ.

"మనకు బాబు కావాలని వుంది కదూ..." లాలనగా అడిగాడు.

"అవునండీ. అయినా ఇప్పుడు..."

"ఈ జన్మకు మనకా అదృష్టం లేనట్టే..."

"మరి మీ రెండో పెళ్ళి..." అర్ధోక్తిగా అడిగింది వేణి.

"వద్దు వేణీ...! నేను నీకూ, నీవు నాకూ పిల్లలం అంతే..." అంటూ వేణిని తన కౌగిలిలో బిగించాడు శ్యామ్.

సరిగ్గా అప్పుడు ఆమె కళ్ళలోని కాంతి, తృప్తి అతను గ్రహించి తను తీసుకున్న నిర్ణయానికి తనేగర్వపడుతూ, వైజాగ్‌లో పరిచయం అయిన ఎస్.ఎస్.ఎస్. ఆర్గనైజర్ మేడమ్ విమల కుమారికి మనస్సులోనే కృతజ్ఞత అర్పించాడు.

**    **    **    **

ప్రియమైన పాఠకులూ! ఈ కథ ఇంతటితో అయిపోలేదు...

సరిగ్గా ఇది జరిగిన ఏడాదిన్నరకి వేణికి బాబు పుట్టడం... అందంగా... తెలివిగా... ఆరోగ్యంగా... ఆడుతూ, పాడుతూ తిరిగే బాబు... వంశోద్ధారకుడు కావడం... వేణి, శ్యామ్‌ల సంసారం హాయిగా... సాగి పోతోంది.

అయితే శ్యామ్‌ని వేధిస్తున్న ప్రశ్న ఒకటుంది... డాక్టర్ టెస్ట్ వేసి ఆమెకు సంతానం కలిగే అవకాశం ఏ మాత్రం లేదని ఎందుకు చెప్పినట్టు? సాంపిల్స్ మారాయా? లేక శాస్త్ర విజ్ఞానమే తలక్రిందులు అయ్యిందా?

అందుకే తన భార్య వేణిని తీసుకెళ్లి డాక్టర్ చేత టెస్ట్ చేయించాడు మళ్ళీ. ఇదివరకు లాగే రిజల్ట్ నెగిటివ్ అని వచ్చింది. అందుకే ఆమె దగ్గర్నుంచి మరిన్ని సాంపిల్స్ తీసుకున్నారు పరిశోధనలు చేయడానికి... శాస్త్రవేత్తలకీ, మేధావులకీ అందని ప్రశ్న-ఆమెలో 'ఫెర్టిలిటీ' ఎలా జరిగిందని? అందుకే ఆమె పేరు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో లిఖించబడింది...

రేడియోల్లోను, టి.వి.ల్లోనూ ఈ వింత వార్తను ప్రసారం చేశారు... పత్రికల నిండా... ఆమె గురించి, పుట్టిన బాబు గురించి ఇంటర్వ్యూలు... ప్రచురించారు...

పరిశోధనలు ఇంకా కొనసాగుతూనే వున్నాయి.

అందుకే "అనుభవం ఎప్పుడూ ముందుంటుంది. వెనుక శాస్త్రజ్ఞానం వస్తుంది..." అని నేను కూడా నమ్ముతుంటాను...

పాఠకులూ! మరి మీరేమంటారు? ●

## ఫోనోగ్రాఫ్ 78 ఆర్ పి యం

నిన్న
జల్లుల
విరునవ్వుల
తడిసిన మల్లెలు విశ్వాన్నే విహ్వలించాయి
అరి వేతుల కెంపులు
అరమోడుపు
నయనాంచలాల్ని అలవోకగా అల్లుకున్నాయి
మౌనం మోహన గీతాలాపనతో
నిశ్శబ్ద వీణా నినదం మూర్ఛన పోయింది.
స్నిగ్ధ వాయువు
రావి ఆకుని రమించింది
కదలి కెరటపు మధుర స్పర్శకు
రేణు సైకత పుష్పగుచ్ఛం
విరిసి
వాలింది.

నేడు
నక్షత్ర నేత్రాల్తో ఆకాశాన్నంతా
కిరణ్మయం చేసినా
చీకటి కాటుకలై
చిట్లి
అరుణాశ్రు రూపంతో ఆవిరైపోతున్నాయి
వికశిలా నగర మనశ్శ ఖర్మాగాల్లోంచి
గుయోర్నికా లావాలు
పాతాళ పరీరంభ తనూన్మాదంతో
గుండెల్ని చీల్చి పరిగెడుతున్నయ్.
నిరాశా వేదిక మీంచి
వేదనామయ మౌన గీతిక
అశోకవనాంతర జీమూతాల్లోకి
నిర్గమిస్తోంది.

—యగళ్ల రామకృష్ణ

